REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 47
★
23—11—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# దేశసౌభాగ్యానికి ధనికులు 'ధర్మకర్తలు' అన్నట్లే పేదలను భాగ్యనిర్మాతలుగానిర్వచించారు బాపూ!

కాంగ్రెసుపక్షం ★ ★ ★ హంశక్కి పక్షం



రామయ్య మనిషి నన్నమైనా, పక్షం ఉన్నతమైంది.
రామచంద్రారెడ్డి తలగుడ్డ డంబమేకాని పక్షమనేది పూజ్యం.

## కాంగ్రెస్ అశేయవిశిష్టత:

"Who can be an Indian, but not a congress man"

స్వర్గీయ సరోజినీనాయుడు అన్న అమృత వాక్కు యిది!

"భారతీయుడైనవాడు కాంగ్రెసువాడిగా గాక, మరొకవాడిగా ఎట్లుండగలుగుతాడు! దశాబ్దులుగా భారతీయులపట్ల ఈమాట అన్వర్థమై పోయింది! ఈ మహావాక్యంతోనే భారతభూమి వర్ధిల్లి, స్వాతంత్ర్యాన్ని అర్జించుకొన్నది!

"కాంగ్రెసువాడిని" అని అనగానే గౌరవ

### కాంగ్రెసుకు ఎందుకు ఓటుచేయాలె? (1)

ప్రతిపక్షాలు కలగటానికి కారణం యేమిటి? వ్యక్తికి లభించిన గౌరవమా అది? లేక సంస్థ పక్షంగా సంప్రాప్తమైన ఆరోపమా అది?

సూక్ష్మంగా ఇందలిసత్యాన్ని పరిగణించుకొన్నట్లయితే, వ్యక్తినిలుకడకంటే సంస్థనిలుకడ

—కొరవ 12 వ పేజీలో

ప్రభాతప్రెస్ - నెల్లూరు

కళాసృష్టికి నిలయము

ముంగమూరువారివీధి ✲ పోస్టుబాక్సు నెం 25.

లితో ప్రింటింగ్ శాఖ

— క్రొత్తగా నెలకొల్పబడినది —

★

నెల్లూరుజిల్లాకంతా ఇదే ప్రథమ కానుక!
మీరు కోరిన డిజైనులలో అన్నిరకముల
పోస్టర్లు వేసి యివ్వబడును.

ఎలెక్షను పోస్టర్లు ప్రత్యేకత!

అన్నివిధముల పుస్తకముల ప్రింటింగు, కలర్‌వర్కు, పెండ్లిపత్రికలు, లెటర్ పేపర్లు, రబ్బరుస్టాంపులు—ఎంబోజింగు చేయుటలో మా ప్రత్యేకతనుచూడండి!

## అమాయక ప్రజల ప్రాణాలతో చెరలాటలాడే ఘాతకులా ప్రజలకు ప్రాతినిధ్యంవహించేది?

నెల్లూరునుండి వెలువడే ఒక కమ్యూనిస్టు పత్రిక రొచ్చుగుంట వ్రాతల్లోకి దిగింది.

పత్రికలో ఏదైనా విషయాన్ని తీసుకొని విమర్శించడం సభ్యతగా వుంటుందిగాని, అది తప్పించి నీచప్రచారంచేయడం పత్రిక లక్షణం గాదు. మేము వ్రాసేవ్రాతలు యదార్థానికి దూరంగా వున్నాయనిగాని, అవి వ్యక్తిదూషణములనిగాని, విమర్శిస్తే అర్థముంటుంది, అది పత్రికా సాంప్రదాయానికి అనుగుణ్యంగానూ వుంటుంది. కాని ఆ విధంగా కాకుండా, మేము వ్రాసేవ్రాతల్లో విమర్శించుటకు అవకాశం దొరకనపుడు నీచపు ఆరోపణలు, తిట్లు కురిపించడంకంటే మరేమి చేయగలరు? ఈపని దారిన పోయే దారి దీ చేస్తే అనుకోవచ్చునేమోగాని, సభ్యతకలిగిన పత్రికలు చేయడం శోచనీయం.

పెట్టుబడుదార్లు మమ్ము మేపు తున్నారట.

—కొరవ 5 వ పేజీలో

### కమ్యూనిస్టు హత్యాకాండ

ఆంధ్రదేశంలో, తెలంగాణాలో ప్రజల పేరుతో కమ్యూనిస్టులు ఎంతమంది అమాయక ప్రజల ప్రాణాలను నిలువునా తీసింది, ఎంత ఆస్తి దోపిడిచేసింది వివరంగా వచ్చేవారంనుండి ఇవ్వబడును.

# దూరపుకొండలు నునుపు: నేటి చైనా స్వరూపం

## రష్యా చైనా గారడీవాని హస్తలాఘవం చేయలేదు!

రష్యా భూతలస్వర్గమనీ, చైనా భూతలస్వర్గం కాబోతున్న ఒక దేశమనీ కమ్యూనిస్టులంటారు. ఆదేమవలను నమ్ముతుంటారు!

అటు స్వర్గం గాకుండా, యిటు నరకం గాకుండా, మధ్యమార్గంలో వూగులాడుతున్న 'త్రిశంకు స్వర్గం' అంటే నమ్మకలేమోగాని 'శాతురిగినదేశం' అనుకోమంటే రెట్టు!

నవ చైనా అనీ, ఆదర్శరాజ్యమనీ మనవారు భజనకీర్తనలుపాడే ఆ చైనాలో యీ నాటికీ ధరవరలు మన దేశంలో వాటి కాక లాగావు న్నాయి. ఆరోజు కారోజు వస్తువుల ధరలు పైకి పోతటమేగాని, కిందకు దిగేమార్గమే యింక వరకులేదు. నిరుటికన్నా యీయేడు మళ్లీధరలు పెరిగాయి నూటికి 20 లు పోగా.

వస్తువుల ధరలు యీ విధంగా పైపైకి పెరిగిపోతున్నాయంటే అర్థమేమిటి? ధరల హెచ్చు తగ్గులు ఆయావస్తువు లభ్యాలభ్యములపై ఆధారపడి వుంటుంది. అది సర్వసాధారణమయిన ఆర్థికసూత్రం. వస్తువులధరలు పెరుగుతున్నాయి అంటే, — ఆవస్తువుమార్కెట్‌లో అపురూపమై పోతున్నదీ అనే దానితాత్పర్యం గదా? అంతేగాని ఎల్లాకొల్లగా వస్తువులుదొరుకుతుంటే వాటి ధరలు రోజు రోజుకూ పెరుగవలసిన అవసరం లేదుగదా?

ఈవిధంగా చూస్తే భూతల స్వర్గం కాబోతున్నదని పాటలు పాడుతున్న ఆచైనాలో నే నిరుటికన్నా కూడా యీ యేడు వాడకం వస్తువుల వుత్పత్తి, ప్రజల అవసరాలకు తగినంతగా జరగటం లేదనే తెలుస్తుంది.

ముఖ్యంగా వస్త్రాల విషయంలో చైనాలో కరీ కాటకం ఏర్పడింది.

ఇటీవల ఒక చిన్న సంఘటన జరిగింది. టిబెట్—ఇండియా సరిహద్దులో. చైనాలో వస్త్రి కాటకం యెంత విషమించిందో తెలియ పరుస్తుందా ఉదంతం.

ఇండియానుండి కొండజాతులవారు టిబెట్‌లోనికి గుడ్డలు తీసుకువెళ్ళి అమ్ముకుంటుండే వారు. టిబెట్‌లో దిగుమతి పన్ను చెల్లించి వారీ వ్యాపారంచేసుకొనేవారు. అది మామూలుగా జరిగే వ్యాపారసరళి. కాని కమ్యూనిస్టు చైనా పెత్తనంయేర్పడ్డతర్వాత యేంజరిగిందో తెలుసునా? ధాన్యసేకరణలో లెవీపద్ధతిలాగే వస్త్రవ్యాపారంలో ఒక రకం లెవీ ప్రకటించారు. దానిప్రకారం చైనా భూభాగంలో వస్త్రవ్యాపారంకై వచ్చే ఆ కొండజాతుల వారు, తాము చైనాలో విక్రయించుటకు తెస్తున్న గుడ్డలో మూడవవంతు మొదటి ప్రభుత్వానికి ముట్టచెప్పాల. మిగిలిన గుడ్డను మాత్రమే వారు అమ్ముకోవటానికి అర్హులు అని శాసించింది. ఈవిధంగా గుడ్డకు చైనా ప్రభుత్వం ఎంతో కంటూ పడుతున్నది. ఆవిధంగా ... యితర పదార్థాల ధరలుకూడా పైపైకి పెరిగిపోతూవుంటే, చైనాయేమో మనకు 20 లక్షల ధాన్యం యిస్తానన్నదని, అక్కడ ధాన్యం ... పప్పులు ... పండిస్తున్నారని ...

...మన కండ్లున్న అంధ కమ్యూనిస్టు! మనకు గుడ్డల కరువువున్నా పక్కనున్న వింపాకిస్తానికి గుడ్డలు పంపుతున్నట్లే, చైనా ఆహారపదార్థాలు పంపుతానన్నదేగాని, అక్కడ కొల్లలు కొల్లలుగా పంటలు పండి ... మునిగిపోతున్నందువల్ల మాత్రం గాదు. అంతటి ... చైనా యింకా రాలేదు. చైనా ఆ స్థితికి వచ్చేట్లుగా ... దయవుంచాలిగాని ... దేశమూ ఆహార స్వయంపోషకం ... పోదు.

## ఇష్టాగోష్ఠి

కోలనార్

... మాత్రం ... యుల ను పెంపొందించాలి. ... కార్యదీక్ష. అదే మనలక్ష్యం. ... ఆదర్శాల ... కాదు! ప్రజలను ... సాధకులుగా చేయుటలో రాజకీయ పార్టీలు అక్కడ ప్రభుత్వానికి తోడ్పడుతున్నాయి. మనదేశంలో అన్నిపార్టీలూ ప్రభుత్వ కార్యనిర్వహణకు అవరోధములు కల్పించటమేగాక; ఇక కమ్యూనిస్టులందామా ... అరవయ్యో

—కొరకు 9 వ పేజీలో

## చిచ్చుబెట్టడం సులభంగాని, దాన్ని వారించడం అసాధ్యం!

### తెలంగాణాలో కమ్యూనిస్టులు ప్రేరేపించిన అరాజకచర్యలు అంతమయ్యే సూచనలులేవు

★

### సిరిసిల్ల తాలూకాలో జరిగిన ఒక ఉదంతం

కమ్యూనిస్టులు తెలంగాణా పోరాటాన్ని విరమించామని అధికారయుతంగా కూడా ప్రకటించారు. కార్యదర్శి ఘోష్, ప్రముఖ సభ్యుడు గోపాలన్ కూడా హైదరాబాదులో నే ఈ విషయాన్ని గూర్చి చెప్పారు. తెలంగాణా నాయకులు రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ... కూడా ఆ విషయాన్నే ధృవపరచారు. ... ఈ మహోన్నాయకులు ... లో ... లేపిన ఆ ... అవసరం... కాని సరిపెట్టడం వీరి చేతనైందిగాని, తిరిగా దాన్ని ఆర్పడం వీరికి సాధ్యపడలేదు. అవిద్య, అజ్ఞానంతో వున్న ప్రజలను రెచ్చగొట్టి పెడమార్గాన పెట్టడం ఎంత ప్రమాదకరమో నేడు తెలంగాణాలోని పరిస్థితులు వెల్లడి చేస్తాయి.

కమ్యూనిస్టులు ప్రారంభించిన వుద్యమం, కమ్యూనిస్టులు ... నిల్వలేకుండి! పార్టీలకు, కోపిదలకు అలవాటుపడి, రుచిమరిగిన ఆ పార్టీ నాయకులు ... అంటున్నారు.

హైదరాబాదునుండి ప్రకటితమయ్యే త్రైవార పత్రిక "ప్రజావాణి"లో ఒక వార్త ప్రచురితమైంది.

సిరిసిల్లతాలూకాలోని ... గ్రామంలో సోషలిస్టుపార్టీవారు ఉపన్యాసము చెప్పుచుండగా కొందరు కమ్యూనిస్టులువచ్చి వారి దక్కిలు పగులగొట్టి, గట్టిగా ... కమ్యూనిస్టు నాయకులు (ఘోష్, గోపాలన్‌లు) చెప్పేది అప్పుడే తెలిసినదన్నీ మామ్మల్పించుటకు వారెవరు అని ప్రశ్నించారట. వారింకా ... అన్నారట.

మా పోరాటాన్ని విరమించామనే దాలుకు నాయకులు ఎవరు? ... నన్న ... యుద్ధం ముగిసిందని ఎవరన్నారు? ... నాయకులమనివచ్చి ... జైలులోవున్నారు. ... ఎన్నికల ... పెడుతున్నారు! ... ఎంత ...

అందువల్ల పాటక జనాలను పెడమార్గాన పెట్టేకలిగే ఫలితం ఇదే. ప్రమ్ముల, తిరుగుబాట్లు, అరాజక కృత్యాలు పురికొల్పడం ఎంత ప్రమాదకరమో, కమ్యూనిస్టులు దేశానికి ఎంత అపకారం చేశారో తెల్పడానికి పై వార్త ఇదొక్కటి తిరుగుబాటు ... అన్ని సమస్యలను ... శాంతియుత ... సాధించుకున్నప్పుడే దేశానికి, సమాజానికి క్షేమం!




నేటిమన అత్యధికమైన అవసరము

అధిక ఆహారము

ప్రతి వ్యవసాయదారునియొక్క తన భూమినుండి ఎక్కువగా పంటపండించుటకు ... తాను అనుసరించే పద్ధతిలో ... మార్పు చేయవలసియున్నది.

కూపరు మరనాగళ్లు తేలికగాను, బాగుగాను దున్నుటకు శాస్త్రయుక్తముగా తయారుచేయబడినవి. ఇవి బరువైన పనులకు అనువగు, దున్ను పద్ధతి మెకానికల్ ఇనుముతో తయారుచేయబడినవి.

ఈ మార్పు ప్రతిరూపము నాగలి పంటమీద ఉండును. ఈ మార్పు, కూపరు నాగలి వాడ్యమైన గుణమును గారంటీ చేయును.






కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్.
సతారా రోడ్డు, సతారా డిస్ట్రిక్టు
"వాల్చంద్ గ్రూప్" పరిశ్రమ




# 37 యేండ్ల దేశసేవలో కాకలుదీరిన వ్యక్తి

## నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రాఘవయ్య

—✻—

ఇప్పుడు దక్షిణపార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకంటి రాఘవయ్యగారు దేశసేవారంగంలో 1914 లో ప్రవేశించారు. ఆ నాటినుండి ఈనాటివరకు ప్రజాసేవలోనే కాలం గడుపుతున్నారు. వీరి సేవతో రామచంద్రారెడ్డిగారిని ఎందులోనూ పోల్చడానికే వీలుగాదా! రెడ్డిగారు ఇప్పటివరకు తనరాజకీయ జీవితాన్ని ప్రజాసేవకంటే ప్రజావ్యతిరేక కార్యాలకే వినియోగించారు. రాఘవయ్యగారి దేశసేవ చూడండి!

### జాతీయ సేవలో మేటి!

1914 - 18 మధ్యలో విప్లవకార్యక్రమాల్లో పాల్గొంటూ, లోకమాన్యతిలక్, అరవిందఘోష్, వి. వి. యస్. అయ్యర్, చిదంబరంపిళ్లె, ఆదిగాగల నాయకులమధ్య సందేశాలను అందిస్తుండేవాడు. ఈ సందర్భంలో పూనా, పాండిచేరి కలుసార్లు దర్శించారు. 1914లోనే రెండువందల రూపాయలు చందా, దక్షిణాఫ్రికా ఉద్యమానికిగా మహాత్మాగాంధీగారికి పంపారు. హోంరూల్ వుద్యమంలో పాల్గొని, విద్యార్థులలో పనిచేశారు.

### స్వాతంత్ర్యయోధుడు

'లా' చదువుతూ చదువుతూ దానికి స్వస్తి చెప్పి 1919 లో కాంగ్రెసులో ప్రవేశించి, ఈనాటివరకు ఆ మహా సంస్థలో సేవచేస్తున్నారు. 1920 నుండి 1929 వరకు నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా జిల్లాలో మద్యనిషేధోద్యమాన్ని తీవ్రంగా సాగించారు. వీరి ఈ కృషిఫలాలుగా 3 లక్షలున్నర ఆదాయం రూ 223 లకు దిగజారింది. రాష్ట్రకాంగ్రెస్ సభ్యుడుగా, అఖిలభారత కాంగ్రెస్ సభ్యుడుగా చాలకాలంవుండిరి. 1934 లో మద్రాసు నగర పోలీస్‌చే తీవ్రంగా లాఠీచార్జిచేయబడి, 20 రోజులు పడక పెట్టారు.

### 51 మాసాల జైలుశిక్ష!

కాంగ్రెసు ప్రారంభించిన స్వాతంత్ర్య పోరాటాలన్నిటిలో పాల్గొన్నారు. 1921-22 లో రాజకీయ నేరానికిగా ఒక సంవత్సరం శిక్ష విధించబడ్డది. ఉప్పు తయారుచేసినందుకు 1930 లో మూడు మాసాలు, 1940 వ్యక్తి సత్యాగ్రహంలో ఆరుమాసాలు శిక్షింపబడ్డారు. 1942 వుద్యమంలో అరెస్టుచేయబడి 1945 వరకు 2½ సంవత్సరాలు జైలులో నేవున్నారు. వీరి 37 సంవత్సరాల రాజకీయజీవితంలో 51 మాసాలు జైలుశిక్ష ననుభవించారు.

---

నెల్లూరు (దక్షిణ) పార్లమెంటు సీటు

### ఓటర్లకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి విజ్ఞప్తి

నెల్లూరు (దక్షిణ) పార్లమెంటుకు (అనగా నెల్లూరు, రాపూరు గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, ఆత్మకూరుతాలూకాలోని కలువాయి, వింజమూరు ఫిర్కాలు) కాంగ్రెసుపక్షన పోటీచేయుచున్నాను. కాడికి కట్టిన రెండు ఎద్దుల గుర్తుగల పెట్టెలో మీ ఓటునువేసి కాంగ్రెసును గెలిపించ ప్రార్థించుచున్నాను. ఓటుచేయుటనము 5-1-1952.

గత 5 సంవత్సరములలో నేను మద్రాసు శాసనసభ్యుడుగావుండి రైతులకు, కూలీలకు, హరిజనులకు, కొండజాతులవారికి, యానాది, ఎరుకల వగైరాలకు చేసిన సేవను ప్రత్యేక కరపత్రిముద్వారా తెలుపుతున్నాను



విధేయుడు,
వెన్నెలకంటి రాఘవయ్య.

---

## రాజకీయచరిత్రలో రాఘవయ్యకు రామచంద్రారెడ్డిగారికి హస్తిమశకాంతరం

...న్నారు. ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవా సంఘాన్ని స్థాపించారు. వీరు ఆదివాసీలకుగా 43 హాస్టళ్లు స్థాపింపజేసిరి, అవి ప్రభుత్వాన్నుండి 125 లక్షల రూపాయల గ్రాంటు పొందుతున్నవి. ఆ హాస్టళ్లలో 1168 మంది బాలబాలికలు సహాయం పొందుతున్నారు. 1939 నుండి ఠక్కర్‌బాపాతో సన్నిహిత సంబంధం కలిగివుంటూ, రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడుగావున్న భారతీయ ఆదివాసి సంఘానికి 1948 లో ప్రధాన కార్యదర్శి అయ్యారు. వివిధ రాష్ట్రాలలోని కొండజాతివారి పరిస్థితులు తెలిసికొనుటకై రాజస్థాన్, బీహార్, హైదరాబాద్, అస్సాం, మధ్య ప్రదేశ్, యు. పి. రాష్ట్రాలేగాక దక్షిణ భారత దేశంలోకూడా పర్యటించారు. ఆదివాసీలను గూర్చి తెలుగులో మూడు పుస్తకాలు, ఇంగ్లీషులో మూడు చిన్న పుస్తకాలు రచించారు.

### వ్యవసాయ కూలీలలో....

రాఘవయ్యగారు వ్యవసాయకూలీ వుద్యమాలను కూడా నడిపారు. 1934-40 లో ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ సంఘానికి అధ్యక్షులుగా వుండిరి. 1929 లో నుండి 1942 వరకు నెల్లూరు జిల్లాలో దాదాపు నూరు గ్రామాలందు మహాత్ముని సూచనల ననుసరించి వ్యవసాయ కూలీ ఉద్యమాన్ని శాంతియుతంగా నడిపిరి.

## స్వాతంత్ర్యంకొరకు 51 మాసాల జైలుశిక్ష ననుభవించినవ్యక్తి రాఘవయ్య: శాశ్వతబానిసత్వంకోసం బ్రిటిష్‌సామ్రాజ్యవాదులతో చెలిమిజేసి స్వాతంత్ర్యోద్యమానికి తీరని ప్రతిఘాతం గల్పించిన వ్యక్తి రామచంద్రారెడ్డి

### యానాదులకు ఇలవేల్పు!

యానాదులలో రాఘవయ్యగారి కృషి అద్వితీయం. ఆంధ్రదేశంలో మరొక్కరు వీరిలా పనిచేసిందిలేదు. సి. టి, ఆక్టు రద్దుకొరకు 1927 నుండి అవిరళంగా కృషిసాగించి 1947 లో విజయం సాధించారు. మద్రాసు, బొంబయి, ప్రభుత్వాలు, యానాదులనుపీల్చివేస్తుండిన ఆ యాక్టును రద్దు గావించాయి. నెల్లూరులో యానాదికాలనీలు పెట్టి వారి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి. నెల్లూరు, గుంటూరు జిల్లాలలో 200 కాలనీలను యానాదులకొరకు ఏర్పాటు గావించారు.

### ఆదివాసులలో....

ఆదిమజాతివారిలోకూడా రాఘవయ్యగారు అఖిల భారత రంగంలో తీవ్రంగా కృషి చేస్తు...

### వివిధరంగాలలో...

రాజేశ్వరి మెహార్ అధ్యక్షులుగావున్న అఖిలభారత క్రిమినల్ ట్రైబ్సు వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా, గాంధీస్మారకనిధి ఆంధ్రకమిటీలో సభ్యులుగా కూడావుండి పనిచేసిరి

### జమీన్‌దారీ ఉద్యమంలో

వెంకటగిరి జమీన్‌దారీ ఉద్యమంలో రాఘ...

—కొరకు 9 వ పేజీలో

## వీరిలో ఎవరికి మీ ఓటు?

---

### కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 213 of 51 N. Scs. 8 of 43

పద్మనాభుని వెంకటరత్నంశెట్టి —వాది.
యిలపావులూరు వెంకటరంగయ్య—ప్రతివాది.

యీక్రింద వుదహరించిన షెడ్యూలురాభిలా ప్రతివాదితా॥ స్థిరాస్తిని వాదియాలంకు తెచ్చినందున్న సదరుయాలం తే 28-1-52 ది॥ కావలి డి॥ము॥ కోర్టువద్ద బహిరంగంగా జరుపబడును.

షెడ్యూలు:- కావలితాలూక కావలిగ్రామ నెం 10 రవార్డు నెం 1 రబిట్టు నెం. 1889 ర అసెస్మెంటు వెంబకగల శ్రీరంగనాథపురం అగ్రహారంలో ప్రతివాదికి హక్కు అనుభవంగల మిద్దెయింటి హద్దులు [తూ] రాజవీధి [ద] శ్రీరామగిరి హనుమంతరావుయింటి వుత్తరపుగోడ [ప] పెదపవని రాజాగారితోట పరివద్దు మీద పెట్టివుండే ప్రతివాదితా॥ ప్రహరీగోడ [ఉ] పాలపర్తి నరసింహ్మయ్యగారికిన్ని ప్రతివాదికిన్ని యేర్పడివుండే పాయిఖానాదొడ్డి వుత్తరవుగోడవైపు చాలుసరిహద్దు. యీహద్దులలోని 10 అంకణముల డాబా మిద్దెయున్నూ, యీ మిద్దెకు పడమరకట్టు దించివుండే 3 అంకణముల పెంకుడుపంచయున్నూ, యింటి, అడుగు స్థలమున్నూ యీ యింటిచుట్టూవుండే ఖాళీ స్థలం షుమారు 60 అంకణములున్నూ, యీ స్థలంలోని బొంతరాతి చేదుడుభావిన్నీ, తూర్పు ప్రహరీగోడయున్నూ, యీ ఆస్తిలో ప్రతివాదికిగల సమిష్టిన ½ భాగం. సర్కారుపాట రు. 800—0—0 లు.

—కేవూరు వెంకటసుబ్బయ్య—వాదివకీలు.

---


## B-146 EKCO RADIO

## డ్రైబ్యాటరీసెట్ 5 వాల్వులు



డ్రై బ్యాటరీతో సహా
రూ 400/- లు

సాయినాథన్ & కో.,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

-: గమనింపుడు :-
సరసమైన ధరలతో సకాలమునకు రేడియోలు రిపేరుచేసి యివ్వబడును.

"HIS MASTER'S VOICE"

# జిల్లాలో ఎలక్షన్ సంచలనం!

## నామినేషన్ల సంఖ్యలో రాపూరుకు ప్రథమ స్థానం!



జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు నెల్లూరు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు




# నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఏ.సి. ప్రచారం

### కావలి

### బెజవాడ రామచంద్రారెడ్డి గారి పెద్దమనిషితనం!

# 16 స్థానాలకు 91 నామినేషన్లు!

## 3 పా. స్థానాలకు 17; 13 అసెంబ్లీకి 74 నామినేషన్లు

### నెల్లూరు జిల్లా అభ్యర్థులు

### పార్లమెంటు



గూడూరు శాసనసభ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నెల్లటి గోపాలకృష్ణారెడ్డి

# చివరి నిముషంలో పెక్కుమంది రంగంలోకి వచ్చారు

# కొత్త కొత్త అభ్యర్థులు: అందులో అందరూ స్వతంత్రులే!

### కందుకూరు

### కోవూరు

## వ్యవసాయ సంస్కరణలు ముందుకు — రామచంద్రారెడ్డిగారు వెనక్కు



### అసెంబ్లీ

# గూడూరులో రాజారాం రెడ్డికి సోషలిస్టు టిక్కెట్టు?

## దర్శిలో లోక్‌పార్టీ అభ్యర్థిగా మహానంద పోటీ

### కనిగిరి

# పానకొమ్ము, ఏ.సి. రెడ్డి, నాగినేని వెంకయ్య

## పార్లమెంటుకు: బత్తెన పెరుమాళ్ళనాయుడు అసెంబ్లీకి

### విరాటులు ఎవరికి?

